www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | ఆదివారం | 17 నవంబర్ 2024




Published from : Hyderabad,Sanagareddy

పేజీలు :06 వేల : 5.00



## నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు

### రెండు రోజుల పాటు నిర్వహణ

హైదరాబాద్,నవంబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : రాష్ట్రంలో ని వివిధ ప్రభుత్వ శాఖల్లో గ్రూప్- 3 పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాట్లు పూర్తి చేసింది. మొదటి రోజు రెండు పరీక్షలు, రెండో రోజు ఒక పరీక్షలు నిర్వహి స్తారు. ఉద యం 10 గంటల నుంచి మధ్యా హ్నం 12.30 గంటల వరకు పేపర్-1, అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. పేపర్ -3 పరీక్ష 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో జరిగే గ్రూప్-3 పరీక్షలకు 5.36 లక్షల మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. మిగతా 2 లో..

## పది నెలల పాలనపై చర్చకు సిద్ధం

**కులగణనతో దేశానికే ఆదర్శంగా నిలుస్తాం**

**వచ్చే ఎన్నికల నాటికి భారాస పార్టీ ఖేలతం**

**మీడియా సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

- గత పదేళ్ల కంటే పదకొండు నెలల్లోనే మెరుగైన పాలన
- తెలంగాణలో ప్రతిపక్షం ఫామ్ హౌస్కే పరిమితమైంది
- గత ప్రభుత్వహయాంలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు
- విద్యావిధానం మారాలనే యంగ్ ఇండియా స్కూళ్లు



హైదరాబాద్,నవంబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : భారాస ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చలేకపోయిందని.. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా దోచుకుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్ ఆరోపించారు. పదేళ్లలో తెలంగాణలో అభివృద్ధి జరగలేదని.. కేవలం దోపిడీనే జరిగిందన్నారు. గత ప్రభుత్వం కంటే మెరుగైన పాలనను అందిస్తున్నామన్నారు. ఈ మేరకు హనుమకొండలో నిర్వహించిన మీడి యా సమావేశంలో మహేశ్కుమార్ గౌడ్ మాట్లాడారు. "సామాజిక మాధ్యమాల్లో ఇష్టం. వచ్చినట్లు పోస్టులు పెడుతున్నారు. ప్రతిపక్ష పార్టీగా వ్యవహరించడంలో భారాస పూర్తిగా విఫలమైంది. అధికారం కోల్పోయామనే అసహనంతో కేటీఆర్ మాట్లాడుతున్నారు. వచ్చే ఎన్నికల నాటికి భారాస ఉండదు. పదేళ్లలో భారాస ఇచ్చిన ఉద్యోగాల కన్నా ఏడాది వ్యవధిలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఉద్యోగాలే ఎక్కువ. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోంది. మిగతా రాష్ట్రాల్లోనూ తెలంగాణ తరహా పథకాలు కావాలని అడుగుతున్నారు. కులగణనతో దేశానికే రోల్ మోడల్గా తెలంగాణ నిలుస్తోం ది. సంక్షేమం, అభివృద్ధిలో భారాస నేతలతో చర్చకు సిద్ధం. అన్ని రకాలుగా ప్రజలను మెప్పించాం. అందుకే విజయోత్సవ సభలు నిర్వహిస్తున్నాం. వరంగల్ విజయోత్సవ సభకు 'ఇందిరా మహిళా శక్తి సభ'గా నామకరణం చేశాం" అని తెలిపారు.

**కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు.**

గత పదేళ్లపాలన కంటే పదకొండు నెలల్లో మెరుగైన పాలన అందించామని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా నేతలతో మహేశ్ కుమార్ గౌడ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య పాత్ర పోశించిందని అభిప్రాయపడ్డారు. పోరాటాలకు, మిగతా 2 లో..

## తెలంగాణలో ప్రజాపాలన అమలుచేస్తున్నాం

**హామీ మేరకు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం**



**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంచేశాం**

**ఇప్పటి 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం**

**శిండే.. అజిత్ పవార్లు గుజరాత్ గులాంలుగా మారారు**

**ప్రజాతీర్పును కాలరాసారు**

**మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్**

చంద్రాపూర్,నవంబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర చంద్రాపూర్ నియోజవర్గం గుగ్గూస్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. ఏడాది కాలంలో తెలంగాణలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చామని క్లారిటీ ఇచ్చారు. ఈ దేశంలో గుజరాత్ సహా ఏ రాష్ట్రంలోనూ ఏడాది కాలంలో 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. మహారా ష్ట్రలో ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే అజిత్ పవార్ కాలరాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని కీలక వ్యాఖ్య లు చేశారు. చంద్రాపూర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ పడ్ వేకర్ ను 50 వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ప్రవీణ్ ను గెలిపిస్తే మీకు ఇక్కడ ఒకఅన్న ఉంటారు హైదరాబాద్ లో మరో అన్నగా నేను ఉంటా అన్నారు. ఇక రేపు ఇక రెండోరోజు ఆదివారం ఉదయం నాగ్పూర్ నుంచి నాందేడ్ చేరుకుంటారు. నయగావ్, భోకర్ షోలాపూర్ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ప్రచారం అనంతరం అక్కడి నుంచి మళ్లీ హైదరాబాద్కు తిరిగి రానున్నట్లు 2 లో

## గ్లోబల్ ఏఐ సిటీగా హైదరాబాద్

### మంత్రి శ్రీధర్ బాబు ధీమా




హైదరాబాద్,నవంబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : ప్రతిపాదిత ఏఐ సిటీతో హైదరాబాద్ గ్లోబల్ ఏఐ సిటీగా స్థానం పొందుతుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఎక్స్ వేదికగా ధీమా వ్యక్తం చేశారు. గణాంకాలు తమకు తాముగా మాట్లాడుతాయని, సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రోజు నుండి తాము సమిష్టిగా, శ్రద్ధతో, తమ బలమైన సాంకేతిక నైపుణ్యం కారణంగా హైదరాబాద్ ను ఒక ప్రధాన టెక్ హబ్ గా నిలిపి, తెలంగాణను అభివృద్ధి పథంలో పటిష్టంగా ఉంచడానికి కృషి చేశామన్నారు. తమ ప్రయత్నాలు నడుస్తున్నా యని, ప్రతిపాదిత ఏఐ సిటీతో, హైదరాబాద్ గ్లోబల్ సిటీగా స్థానం పొందుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## మూసీ పరీవాహక ప్రాంతంలో భాజపా ఆందోళన



హైదరాబాద్,నవంబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : మూసీ బాధితుల పక్షాన పోరాటం చేసే బాధ్యతను భాజ పా తీసుకుంటుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్రెడ్డి తెలిపారు. ఈ రోజుబాధిత ప్రాంతాల్లో వారితో కలిసి నిద్రపోతున్నామని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతమైన అంబర్పేట తులసీనగర్లో బాధిత కుటుంబాలతో కలిసి రాత్రి బస చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనతో స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదనలో ఉన్నారని, ఎప్పుడు బుల్డోజర్తో ఇల్లు కూలగొడతారో అనే భయంతో ప్రజలున్నారని చెప్పారు. ప్రజలకు భరోసా కల్పించేందుకే భాజపా అనేక బస్తీల్లో రాత్రి బస చేస్తుందన్నారు. మూసీ బాధితుల బాధ్యత తమ పార్టీ తీసుకుంటుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మూసీ సుందరీకరణ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఒకే ఏడాది అన్ని. ఉద్యోగాలు ఇవ్వగలిగామని చెప్పారు.

## 'తెలంగాణ సాంస్కృతిక సారథి'చైర్పర్సన్ డాక్టర్ గుమ్మడి.వి. వెన్నెల



హైదరాబాద్,నవంబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : ప్రజా యుద్ధనౌక గద్దర్ కూతురు గుమ్మడి వెన్నెలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక పదవి కట్టబెట్టింది. రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్పర్సన్ వెన్నెలను నియమించింది. ఈ మేరకుయువజన పురోగతి, సంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తన ఆట పాటలతో ఉగ్రతలూగించిన బహుజన యుద్ధ నౌక గద్దర్ ఫ్యామిలీని అన్ని విధాలా ఆదుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి గతంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గద్దర్ సేవలను గుర్తిస్తూరేవంత్ సర్కారు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రతి సంవత్సరం సినిమాలకు అందించే అత్యుత్తమ పురస్కారమైన నంది అవార్డును.. గద్దర్ పురస్కారంగా పేరు మార్చి గౌరవించింది. హైదరాబాద్ లోని తెల్లాపూర్ పరిధిలో గద్దర్ విగ్రహాన్ని ఆవిష్కరించి.. ఆయనపై అభిమానాన్ని చాటుకుంది. విపత్కర పరిస్థితి చోటు చేసుకునే అవకాశం ఉంది.

## ధర పెరిగిన డిఏపి ..భారమవుతున్న సాగు



**తగ్గిన దిగుబడి... పెరిగిన పెట్టుబడులకు అన్నదాత కుదేలు**

సంగారెడ్డి,నవంబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : సాగు రోజు రోజుకు భారమవుతుంది. వ్యవ సాయం కష్టాలు, నష్టాల కారా?నాగా తయారైంది. ఇది చాలదన్నట్లు యాసంగి సాగుకు సన్నద్ధమ వుతున్న వేళ మరోసారి డిఏపి ధరలు పెంచారు. గతంలో రూ.1350 ఉన్న 50 కేజీల డిఏపి బస్తా ఇప్పుడు రూ.1650కు పెరిగింది. మారిన పరిస్థితుల్లో రసాయనిక ఎరువుల వాడకం పెరిగిన నేపథ్యంలో పెట్టుబడి భారమవుతుంది. రసాయ నిక ఎరువులు, క్రిమి సంహారక మందుల వాడకం తప్పనిస్థితి అయింది. భూముల్లో గతంలో మాదిరి పశువుల ఎరువులు వాడకపో వడం, భూసారాన్ని పెంచేందుకు రసాయనిక ఎరువులు తప్ప మరో ప్రత్యామ్నాయ మార్గాన్ని అన్వేషించకపోవడంతో రసాయనిక ఎరువుల వాడకం తప్పనిసరైంది. గడిచిన ఐదేండ్లలో రసాయనిక ఎరువుల ధరలు క్రమేపీ పెరుగుతూ పోతున్నాయి. దీనికి తోడు వ్యవసాయరంగంలో పెరిగిన యాంత్రీకరణ కూడా వ్యవ సాయ పెట్టుబడులపై తీవ్ర ప్రభావం చూపు తుంది. పెరిగిన డీజిల్ ధరలు, ట్రాక్టర్ విడి భాగాల ధరలు కూడా రైతులకు భారమవుతు న్నాయి. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో పైర్లకు వచ్చే తెగుళ్లు విపరీతంగా పెరిగాయి. గతంలో వాణిజ్య పంటలకు మాత్రమే క్రిమి సంహారక మందులను వినియోగించే వారు కానీ ఇప్పుడు వరి, ఇతర అపరాల పంటలకు కూడా క్రిమి సంహారక మందులను వాడక తప్పని పరి స్థితి ఏర్పడింది. దీనితో పెట్టుబడి గణనీయంగా పెరగగా అదే సమయంలో దిగు బడులు తగ్గుతున్నాయి. పెట్టుబడికి అనుగుణంగా దిగుబడులు రాక రైతులు ప్రతి యేటా నష్టపోతున్నారు. అతివృష్టి, అనావృష్టి, తెగుళ్లు దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. గతేడాది ఖమ్మంజిల్లాలో పత్తి సగటు దిగుబడి ఎనిమిది నుంచి 10 క్వింటాళ్లు రాగా ఏడాది నాలుగు క్వింటాళ్లకు మించి లేదు. ఈ ఏడాది వరి దిగుబడులు ఫర్వాలేదనిపించిన పెట్టుబడులు మాత్రం విపరీతంగా పెరిగాయి. దీనికి తోడు ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర లభించక పోగా బోనస్పై రైతులకు ఆశలు చచ్చిపోతున్నాయి. పాలక వర్గాలు వ్యవసాయ రంగాన్ని ఆదుకోకపోవడం, మోడీ ప్రభుత్వం 2 లో

# నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు

**మొదటిపేజీ తరువాయి** శాతం మంది విద్యార్థులు హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకున్నారని టీజీపీఎస్సీ తెలిపింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 1,388 గ్రూప్–3 పోస్టుల భర్తీకి డిసెంబర్ 2022లో నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్–3 పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు అప్పగించింది. పరీక్షా కేంద్రాలను స్వయంగా తనిఖీ చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని టీజీపీఎస్సీ కార్యాలయానికి అనుసంధానం చేసి నేరుగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు. గ్రూప్–3 అభ్యర్థులను పరీక్ష సమయానికి గంటన్నర ముందుగా పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రానికి కనీసం గంట ముందుగా చేరుకోవాలని టీజీపీఎస్సీ సూచించింది. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే సెంటర్ల గేట్లను మూసివేస్తామని.. నిమిషం ఆలస్యమైనా అనుమతించమని స్పష్టం చేశారు. ఉద్యోగాల తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లు మరియు ప్రశ్నపత్రాలను భద్రంగా ఉంచుకోవాలని సూచించింది. డూప్లికేట్ హాల్ టిక్కెట్లు జారీ చేయబడవు.

# పది నెలల పాలనపై చర్చకు సిద్ధం

**మొదటిపేజీ తరువాయి** మారు పేరు అని కొనియాడారు. ఈనెల 19న వరంగల్ లో నిర్వహించబోయే మహిళా సదస్సులో లక్షమంది మహిళలు పాల్గొంటారని అన్నారు. ఈ సదస్సులో 11 నెలల ప్రజాపాల నను సీఎం వివరిస్తారని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని ప్రజలు అనుకున్నారని కానీ కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో భూముల దోపిడీ అంతా ఇంతా కాదని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యా విధా నం మారాలనే యంగ్ ఇండియా స్కూళ్లను తీసుకువచ్చామని చెప్పారు. దేశానికి ఆదర్శంగా ఉండేలా వైద్య రంగంలో మార్పులు తీసుకువ స్తున్నామని అన్నారు. ప్రతిపక్షాలు బలంగా ఉండాలని కాంగ్రెస్ కోరుకుంటుందని కానీ బీఆర్ఎస్ ఫామ్ హౌస్ కే పరిమితమైందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతిపక్షం కూడా లేకుండా పోయిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీనే ఉండదని స్పష్టం చేశారు. బీజేపీ కులమతాల పేరుతో రాజకీయాలు చేస్తూ ఉనికి కోసం ప్రయత్నిస్తోందని చెప్పారు. తొమ్మిది నెలల్లోనే 48వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. పదేళలో బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాల కంటే తమ ప్రభుత్వం తొమ్మిది నెలలో ఇచ్చిన ఉద్యోగాలే ఎక్కువ అని అన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ యాభైవేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని ఆరోపించారు. ఆ లెక్కన తాము ఒకే ఏడాది అన్ని. ఉద్యోగాలు ఇవ్వగలిగామని చెప్పారు.

# తెలంగాణలో ప్రజాపాలన అమలుచేస్తున్నాం

**మొదటిపేజీ తరువాయి** తెలుస్తుంది. ఈ నెల 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి, ప్రతిపక్ష మధ్య హెరీరాహెూరీ పోరు సాగు తోంది. ఈ నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమి, ఏఐ లక్ష ఇండియా కూటమి గెలుపు కోసం శతవిధాలా ప్రయ త్నిస్తున్నాయి. కాంగ్రెస్ తరపున ఆ పార్టీ జాతీయ అధ్య క్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రి యాంక గాంధీ, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితరులు ప్రచారం చేస్తున్నారు. ఎన్డీయే కూటమి తరపున ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం చేస్తున్నారు. తెలుగువారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సీఎం రేవంత్రెడ్డి, కాంగ్రెస్కు చెందిన రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎన్డీయే నుంచి కేంద్రమంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రచారంలో సందడి చేశారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ముంబైలో బీజేపీ నేతలు తమ మిత్రపక్షం ఏపీ సీఎం చంద్రబాబు బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను ప్రచారానికి ఆహ్వానించారు. ఈనేపథ్యంలో నేడు పవన్ కళ్యాణ్ ప్రచారం చేపట్టారు.

# కల్లు, గీతా కార్మికుల సంక్షేమం కోసం కీలక నిర్ణయాలు



సిద్ధిపేట జిల్లా,నవంబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : ప్రతి ఒక్కరూ 10 మొక్కలు ప్రభుత్వ స్థలాల్లో , కాల్వల్లో గట్లపైన తాటి, ఈత వనాలను నాటాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కల్లు గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలను మంత్రి పొన్నం ప్రభాకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...తాటి చెట్టు నుంచి పడి గీతా కార్మికులు చనిపోతున్నారని ఈ కాటమయ్య కిట్, ప్రమాదం నుంచి ప్రాణాలు రక్షించడానికి ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయామని చెప్పారు. స్వయంగా సీఎం రేవంత్ అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఈ కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఎలా పని చేస్తుందో ముఖ్యమంత్రి వివరించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ప్రభుత్వంతో పాటు శాసనసభ్యుల నిధులు, పార్లమెంటు సభ్యుల నిధులు కూడా వెచ్చించి కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. వృత్తిలో ఉన్న వారికి రక్షించుకోవడంతో పాటు భవిష్యత్‌లో పిల్లలను ఉన్నత చదువులు చదివించి వారు ఉన్నత శిఖరాలు పొందేలా కష్టపడాలని సూచించారు.తాటి చెట్లు ఎత్తు తక్కువ ఉండేలా కూడా శాస్త్రీయ పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. స్థలం ఉంటే బోర్లు వేసి చెట్లను నాటి కాపాడుకోవాలని అన్నారు. బోర్ వేసే ప్రతిపాదన ఇవ్వండి వెంటనే వేయిస్తామని తెలిపారు.ఎక్స్‌గ్రేషియా పాత బకాయిలు విడుదలయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. మిగిలిన వారికి కూడా త్వరలోనే కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# తెలంగాణ పోలీసులకు కొత్త బ్యాడ్జీలు




హైదరాబాద్,నవంబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ పోలీసు యూనిఫార్మ్ లోని కీలక మైన బ్యాడ్జీల్లో మార్పుకు ఆదేశాలు జారీ అయ్యాయి..ఇప్పటి వరకు పోలీసు యూనిఫార్మ్ లోని బ్యాడ్జీలో తెలంగాణ స్టేట్ పోలీసు(టీఎసపీ) అనే అక్షరాలు ఉండేవి. ఇక నుంచి తెలంగాణ పోలీసు(టీజీపీ) మార్చాలని హెూంశాఖ కార్యదర్శి రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు..ఇదే విధంగా తెలంగాణ పోలీసులకు సంబంధించిన ఇతర ప్రత్యేక విభాగాలైన టీఎసఎసపీ స్థానంలో టీజీఎసపీ,అలాగే టీఎసపీఎస్ స్థానంలో టీజీపీఎస్ అనే అక్షరాలతో బ్యాడ్జీలు వాడాలని రవిగుప్తా తన అదేశాల్లో స్పష్టం చేశారు.

# గురుకులంలో విద్యార్థిని సూసైడ్



సంగారెడ్డి,నవంబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి (మం) కోత్లాపూర్ జ్యోతిబాపులే గురుకులంలో తొమ్మిదవ తరగతి చదువుతున్న స్వాతి అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. గురుకులంలోని రెండవ ఫ్లోర్‌లో ఉదయం 6బీ30 నిమిషాలకు ఫ్యానుకి చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.. ఉదయం రోజు మాదిరిగానే స్వాతి రోల్ కాల్‌కి కూడా హాజరై, పెండింగ్ వర్క్ ఉంది అని చెప్పి పైకి వెళ్లింది. తను ఎంతసేపటికి రాకపోవడంతో తోటి విద్యార్థినిలు రూమ్‌కి వెళ్లి చూడగా.. రూమ్ లాక్ చేసి ఉంది. ఎంత కొట్టినా తలుపు తీయలేదు. విండోలో నుంచి చూడగా స్వాతి ఉరి వేసుకోని కనిపించింది. ఆందోళనకు గురైన విద్యార్థినిలు.. విషయాన్ని టీచర్ల కు తెలియజేయడంతో వాళ్ళు రూమ్ డోర్ బద్దలుకొట్టి.. ఉరి వేసుకున్న స్వాతిని కిందికి దించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలిసులు విషయాన్ని లింగంపల్లిలోని స్వాతి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి, మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం సంగరెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న స్వాతి కుటుంబ సభ్యులు, బంధువులు గురుకుల పాఠశాల వద్దకు చేరుకోని స్వాతి మృతిపై తమకు అనుమానాలు ఉన్నాయని, ఆత్మహత్య చేసుకునే అంత పిరికిదికాదు అని,ఇది ఆత్మహత్య కాదని ఆందోళనకు దిగారు. అక్కడే ఉన్న పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసారు. పోలీసులు జోక్యం చేసుకుని స్వాతి కుటుంబ సభ్యులు, బంధువులకు సర్ది చెప్పి.. మృతిపై మీకు ఏమైనా అనుమానాలు ఉంటే ఫిర్యాదు చేయాలని సూచించారు.. ఇదే విషయంపై సంగారెడ్డి డిఎస్పీ సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ.. స్వాతి మృతిపై కుటుంబసభ్యుల పై పిర్యాదు తీసుకున్నామని, పోస్ట్ మార్టం రిపోర్ట్ వస్తే పూర్తి వివరాలు తెలుస్తాయనన్నారు. చదువు ఒత్తిడి కూడా కొంత కారణం అని తెలుస్తుంది అని, పోస్ట్ మార్టం రిపోర్ట్ వచ్చాకే పూర్తి వివరాలు తెలుస్తాయి అని ఆయన చెప్పారు.

# ధర పెరిగిన డిఎపి ..భారమవుతున్న సాగు

**మొదటిపేజీ తరువాయి** వ్యవసాయ రంగ సబ్సిడీలను ఎత్తివే యడం, రసాయనిక ఎరువులు, పురుగు మందుల ధరలపై నియంత్రణ లేకపోవడం రైతులు ఈ దుస్థితికి చేరేందుకు కారణమవుతుంది. ఈ ఏడాది పత్తి క్వింటాకు రూ.7521 నిర్ణయించగా ఏ ఒక్క రైతు వద్ద ఈ మద్దతు ధరకు కొను గోలు చేసిన దాఖలాలు లేవు. కనీస మద్దతు ధర అంటే ఆ ధరకు మించి కొనాలి కానీ అసలు ఆ ధరకు కూడా కొనుగోలు చేసే పరిస్థితి లేదు. కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఖమ్మంజిల్లాలో ఒక్క శాతం పత్తిని కూడా రూ.7521 చొప్పున కొనుగోలు చేయలేదంటే అతిశ యోక్తి కాదు. ధాన్యానికి క్వింటా ఏగ్రేడ్ రకం రూ. 2320 నిర్ణయించగా బి గ్రేడ్ను రూ.2300లుగా నిర్ణయించారు. కానీ ఇది కూడా ఎక్కడ అమలు కావడం లేదు. నూటికి 65 శాతం మంది ఆధారపడి పనిచేస్తున్న వ్యవసాయ రంగాన్ని ఇప్పటికైనా పరిశ్రమగా గుర్తించి ప్రోత్సహకాలు అందిస్తే తప్ప వ్యవసాయ రంగం ఈ సంక్షోభం నుంచి బయటపడే పరిస్థితి లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో రైతనే వాడు కనపడని విపత్కర పరిస్థితి చోటు చేసుకునే అవకాశం ఉంది.

# తెలంగాణ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో డబ్బులు జమ



హైదరాబాద్,నవంబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : ఈరోజు నుంచి వరి కొనుగోలుకి రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 500 బోనస్ చెల్లించనుంది. సుమారు కోటి రూపాయలకు పైగా బోనస్ చెక్కులపై సివిల్ సప్లై శాఖ సంతకాలు చేసి జారీ చేసింది. తాము రైతు సంక్షేమ ప్రభుత్వమని పదేపదే చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేసే విధంగా మరో అడుగు ముందుకేసింది. ఇప్పటికే అధికారంలోకి వచ్చిన మొదటి ఆరు నెలల్లోనే రెండు లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తూ రూ.18 వేల కోట్లను రైతు ఖాతాలోకి జమ చేసింది ప్రభుత్వం..ఇక రైతులకు ఇచ్చిన హామీలలో మరో ముఖ్యమైన హామీ వరి కొనుగోలుకి రూ. 500 బోనస్ చెల్లించడం.. దానికి సంబంధించి నవంబర్ 16న మరో అడుగు ముందుకు పడింది. సుమారు కోటి రూపాయలకు పైగా బోనస్ చెక్కులపై సివిల్ సప్లై శాఖ సంతకాలు చేసి జారీ చేసింది.8 గంటల్లో రైతు ఖాతాల్లోకి 500 బోనస్ డబ్బులు చేరనున్నాయి. ఈనెల 11న శాంపిల్‌గా ఓ రైతు ఖాతాలోకి రూ.500 బోనస్ చొప్పున రూ.30,000 లను ట్రాన్స్‌ఫర్ చేసింది. అకౌంట్లకు డబ్బులు జమ అయినట్టుగా రైతు మొబైల్ కి మెసేజ్ కూడా వచ్చింది. దీంతో శనివారం సుమారు కోటి రూపాయలకు పైగా చెక్కులపై సివిల్ సప్లై శాఖ సంతకం చేసింది. ప్రతి క్వింటాకు 500 చొప్పున రైతుల అకౌంట్లోకి జమ చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. అయితే బోనస్ చెల్లించటానికి ఒక ప్రాసెస్ ఉంటుందని సన్న రకాల వరి కొనుగోలు చేశాక దానికి సంబంధించిన డేటా ప్రభుత్వానికి చేరిన తర్వాత దాని నుంచి ఒక ప్రాసెస్ ప్రకారం రైతుల ఖాతాల్లోకి ఎంత డబ్బు చేరాలనే సమాచారం పూర్తిగా సేకరించడానికి నాలుగు నుంచి ఆరు రోజుల సమయం పడుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రెస్‌మీట్లో ప్రకటించారు. ఒక్కసారి ప్రభుత్వం వద్దకు సమాచారం వచ్చిన వెంటనే 500 బోనస్‌ను రైతు ఖాతాలోకి రిలీజ్ చేయడం జరుగుతుందని ప్రభుత్వం రిలీజ్ చేసిన 48 గంటల్లోనే రైతు ఖాతాల్లోకి ఆ డబ్బులు చేరుతాయని ప్రకటించింది. దాని ప్రకారమే ఈ ఖరీఫ్ సీజన్‌కి నవంబర్ 16న రైతు ఖాతాల్లోకి డబ్బులను ప్రభుత్వం జమ చేయడం ప్రారంభించింది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక రైతు భరోసాకి సంబంధించి కూడా ప్రభుత్వం తొందర్లో రైతులకు శుభవార్త చెబుతామంటుంది. రైతు భరోసాకి సంబంధించి విధివిధానాలు రూపొందించటానికి ఇప్పటికి ఒక క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసిన నేపథ్యంలో సబ్ కమిటీ నివేదిక వచ్చిన వెంటనే రైతు భరోసాపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. అయితే డిసెంబర్ 9 నాటికి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో ఈలోగా రైతు భరోసాకు సంబంధించి కూడా ఒక నిర్ణయం తీసుకుని ఏడాదికి రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇచ్చే ప్రకటన చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టుగా తెలుస్తోంది. దాంతో పాటుగా ఇప్పటికే రెండు లక్షల రుణమాఫీ విడుదల చేసిన నేపథ్యంలో రెండు లక్షల పైబడిన రుణమాఫీకి సంబంధించి కూడా ఈ డిసెంబర్ 9 లోగా మరో 10 వేల కోట్లు విడుదల చేయాలన్న ఆలోచన ప్రభుత్వం చేస్తున్నట్టుగా సమాచారం. ఇప్పటికే 2 లక్షల లోపు రుణమాఫీ, డిసెంబర్ 9లోగా 2 లక్షల పైబడిన వాళ్లకి రుణమాఫీ, రైతు భరోసాపై తొందర్లో నిర్ణయంతో పాటు ఆరు గారంటీలలో మాటిచ్చినట్టుగా సన్నాలకు 500 బోనస్ ఇస్తూ మాది రైతు సంక్షేమ ప్రభుత్వమని కాంగ్రెస్ మరోసారి చెప్పే ప్రయత్నం చేస్తుంది.

# ఆత్మీయ సమ్మేళనానికి బయలుదేరిన మాలలు



హత్నూర,నవంబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : మాలల ఆత్మీయ సమ్మేళనానికి హత్నూర మండలం నుండి కొన్యాల, హత్నూర, బోర్పట్ల, గుండ్ల మాచనూర్, ముచ్చర్ల, తదితర గ్రామాల నుండి దౌల్తాబాద్ లో అంబేద్కర్ తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి భారీగా బయలుదేరారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, మాల మహానాడు మండల అధ్యక్షులు రాజీవ్ గాంధీ, లు మాట్లాడుతూ పి ఎస్ ఆర్ గార్డెన్ సంగారెడ్డి లో తలపెట్టిన మాలల ఆత్మీయ సమ్మేళనంలో భవిష్యత్ కార్యాచరణ మాలలకు జరుగుతున్న అన్యాయాలపై గళం విప్పడానికి మేధావులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ నియంత పాలన అంతం చేయాలంటే ఐక్యమత్యంగా మాలల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయడానికె బయలుదేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభు, పల్వచ సుధాకర్, నర్సింలు, అమృత్ రావు, మహిపాల్, లక్ష్మీనారాయణ, వీరస్వామి, మాణిక్యం, నర్సింలు, ఆయా గ్రామాల అంబేద్కర్ వాదులు యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

# టిపిటిఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు గా యాదగిరి, వెంకట్రామిరెడ్డి**





మెదక్,నవంబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్( టిపిటిఎఫ్) మెదక్ నూతన కార్యవర్గ జనరల్ కౌన్సిల్ సమావేశాలు శనివారం మెదక్ పట్టణంలోని టిఎన్జీవో భవన్ లో విజయ వంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్( టిపిటిఎఫ్) మెదక్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి డి. శ్రీనివాస్ తెలిపారు. జిల్లా అధ్యక్షులు గా కొంగోటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి గా పీ.వెంకట్ రామ్ రెడ్డి ఉపాధ్యక్షులుగా యన్. విజయ్ కుమార్, ఏం. గోపాల్ బి.యాదగిరి, కె .శ్రీనివాస్ రెడ్డి, పి. భాగ్య లక్ష్మి, డి. విఠల్ రెడ్డి, డి. ప్రభాకర్, పి. లక్ష్మణ్ జిల్లా కార్యదర్శులుగా ఎస్. సాయిబాబా, వి.పద్మ, ఏం.డి.నసీరుద్దీన్, పి. రాజయ్య, ఎం సురేందర్, ఎల్.దేవి సింగ్,ఎల్ శ్రీనివాస్ జాదవ్, వి.ఉమామహేశ్వర రాజు రాష్ట్ర కౌన్సిలర్లుగా వి సంగయ్య, డి.హీరాలాల్, బి.రాజేంద్రప్రసాద్, సిహెచ్ సంగీత,ఎండి నజీరుద్దీన్, ఏ. రమేష్, పి.రజిత లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ నూతన కమిటీని రాష్ట్ర న్యాయకత్వం అభినందించింది. ఈ సమావేశంలో అతిథులు గా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు వై అశోక్ కుమార్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు బి. కొండల్ రెడ్డి రాష్ట్ర పూర్వ కార్యదర్శి ఆకుల రామ్ కిషన్ లు హాజరయ్యారు.

---

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందచేసిన మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్



చేగుంట,నవంబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : పేదవారిని ఆపదలో ఆదుకోవడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ఆపారా భగీరధుడని పేర్కొన్నారు. చేగుంట మండలం మాసాయిపేట గ్రామానికి చెందిన వడ్ల సురేఖ ఆస్పత్రిలో చికిత్స నిమ్మితం వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి రూ. 20500 చెక్కును శనివారం వారి కుటుంబ సభ్యులు కమ్మరి అమర్నాథ్ కు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ్, సీహం, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

---

# కత్తి కంటే కలం గొప్పది

**- ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం**
**- పాత్రికేయులకు ఘన సన్మానం**





పుల్కల్,నవంబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా శనివారం నాడు పుల్కల్ ఎంపీడీవో సమావేశ మందిరంలో పుల్కల్ ఉమ్మడి మండల పాత్రికేయులకు పుల్కల్ తాసిల్దార్ కృష్ణ, టిపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాత్రికేయులకు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రతి ఒక్కరికి టిపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం సభ్యులు ప్రతి ఒక్కరికి మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాత్రికేయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని అలాగే ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెతికి తీసి అట్టి సమస్య పరిష్కారానికి తమ కలం చేత పత్రికల్లో ప్రచురించి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా పని చేసే జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. గన్ను ముందు పెన్నే ముందుంటుందని అలాంటి కలం ద్వారా ప్రభుత్వాలను సైతం కూల్చే శక్తి ఆ కళంలో ఉందన్నారు. అంతే కాకుండ ప్రజల పక్షాన ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు వెతికి తీసి వాటి సమస్య కోసం సమయపాలన లేకుండా పని చేసే వృత్తి జర్నలిజం అన్నారు. కావున పాత్రికేయుల పాత్ర ఎంతో గొప్పదని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ తాసిల్దార్ కృష్ణ టిపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం సభ్యులు ఉమ్మడి మండల పాత్రికేయులు పాల్గొన్నారు.

---

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



సదాశివపేట,నవంబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట పట్టణ కేంద్రంలోని హనుమాన్ నగర్ ఎనిమిదవ( 8) వ వార్డ్ లో శనివారం శ్రీ అయ్యప్ప మహా పడి పూజ కన్య స్వామి డాకూరి శ్రీనివాస్ రెడ్డి నివాసం లో శ్రీ సుధాకర్ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ అయ్యప్ప మహా పడిపూజకు శ్రీ హనుమాన్ నగర్ కాలనీవాసులతోపాటు ఆయా గ్రామాల అయ్యప్ప మాలదార స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సదశివపేట్ పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, గురుస్వాములు, తదితరులు పాల్గొన్నారు.

---

# ఇక విద్యార్థుల తరుపున ఉద్యమమే

**- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి భాషా**
**- పట్నం మాణిక్యం ఫౌండేషన్ సభ్యులు**





సదాశివపేట,నవంబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : విద్యార్థుల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ బీసీ విద్యార్థి సంఘం, పట్నం మాణిక్యం ఫౌండేషన్ సభ్యులు ఉంటారని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి భాష అన్నారు. పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సదాశివపేట ఎంఆర్ఓ, ఆఫీస్ ముందు ధర్నా చేపట్టారు. అనంతరం ఎంఆర్ఓ కి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని చెప్పారు. మూసీ ప్రక్షాళనకు కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధమైన రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయాంబర్స్మెంట్ చెల్లించకపోవడం దారుణమన్నారు. వెంటనే రూ.7 వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో స్కాలర్షిప్ రూ. 20 వేలు ఇస్తున్నారు. అలాగే కర్ణాటక రాష్ట్రంలో రూ.15 వేలు ఇస్తున్నారు. ధనిక రాష్ట్రం అని చెప్పుకునే మన రాష్ట్రంలో విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు రూ.20 వేల స్కాలర్షిప్ పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్య పరిష్కరించడానికి ఎంతటి పోరాటానికైనా తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

---

# కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ కేటేకర్ ని సస్పెండ్ చేయాలి

**- పాఠశాలలో విద్యార్థులు చనిపోతుంటే పట్టించుకోని ప్రభుత్వం**
**- ప్రజాసంఘాల ఆందోళనతో దిగివచ్చిన అధికారులు**
**- బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం ఆర్డీవో రవీందర్ రెడ్డి హామీ**



సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : కొత్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థి నిన్న ఉదయం ఆకస్మికంగా చనిపోవడం జరిగింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఈరోజు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రి దగ్గర అందోళన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి, కెవిపి జిల్లా కార్యదర్శి అశోక్, బాబు జగ్జీవన్ రామ్ సమతా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ వేణుగోపాల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహేష్, సిపిఐ నాయకులు, తాజా దిన్, రెహ్మాన్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో చనిపోయిన కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకోవాలని ఆదుకోకుంటే ప్రభుత్వం పై పోరాటం నిర్వహిస్తామని అన్నారు. ఇప్పటికే జిల్లాలోనే అనేక మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులు చనిపోతున్న ప్రభుతం పట్టించుకోకపోవడం చాలా దారుణం అన్నారు. దాదాపు 6 గంటల పాటు ప్రభుత్వ హాస్పిటల్ దగ్గర అందోళన నిర్వహించడంతో అధికారులు దిగివచ్చి చనిపోయిన కుటుంబానికి అన్ని విధాలు ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. చని పోయిన కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, రెండు లక్షల రూపాయలు, ఇందిరమ్మ ఇల్లు, దాన సంస్కరణలకు రూ. 50 వేలు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలోని ఇలాంటి ఘటనలో జరగకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వల్లే ఇంతటి ఆఘాయిత్యం జరిగిందని, వెంటనే కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ కేటేకర్ ని విధుల నుంచి తొలగించాలని వాళ్లు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. చనిపోయిన కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి హామీతో ఆందోళన విరమించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

# రాష్ట్రస్థాయి 68వ వాలీబాల్ క్రీడాలు

చేగుంట,నవంబర్ 17 ( మెతుకు సీమ న్యూస్) : చేగుంట మండలం ఆదర్శ పాఠశాలలో 68వ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 14 బాల బాలికల క్రీడాల పోటీలను జిల్లా విద్యాధికారి రాధాకృష్ణన్ శనివారం జ్యోతి ప్రజ్వలన చేసి మోడల్ పాఠశాలలో ప్రారంభించారు. మూడు రోజుల్లో పాటు జరిగే వాలీబాల్ పోటీల్లో ఉమ్మడి పది జిల్లాల నుండి క్రీడాకారులు ఈ నెల 16 -18 వరకు పాల్గొంటారు. చేగుంట ప్రజాసేవకుడు, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఐతపరజ్యోతి, ప్రధాన కార్యదర్శి కే రవీందర్ చారి లు క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు. అండర్ 14 వాలీబాల్ ఆడుతున్న బాల బాలికలకు జెర్సీలు అందజేస్తూ క్రీడల్లో మంచి విజయాన్ని సాధించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నీరజ, మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ, మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, కోచ్ గణేష్, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.